మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ

కృష్ణ కాలనీ, మార్చి 23 : పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదరభావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, జెన్కో సీఈ శ్రీ ప్రకాశ్, డీఎండబ్ల్యూవో శైలజ, డీఆర్డీవో నరేశ్‌కుమార్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నేత రామ్ నరసింహారెడ్డి, పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీ కొట్టిన కారు

బాలుడి డ్రైవింగే కారణం

ములుగురూరల్, మార్చి 23 : హనుమకొండ నుంచి ఏటూరునాగారం వైపు వెళ్తున్న కారు ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టడంతో ముందు టైర్లు డివైడర్ పైకి ఎక్కాయి. వెనుక వచ్చే వాహనాలకు ప్రమాదాలు జరుగకుండా స్థానికులు అప్రమత్తం చేశారు. కాగా, కారు మైనర్ బాలుడికి ఇచ్చి డ్రైవింగ్ చేయించడం కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న వ్యక్తి బాలుడిని వెనుక సీటులోకి పంపించి సదరు వ్యక్తి డ్రైవింగ్ సీటులోకి వచ్చి స్థానికుల సహాయంతో కారును డివైడర్‌ను దించాడు. మైనర్ బాలుడితో కారు నడిపించుకుంటూ రావడం ఏమిటని కారులో ఉన్న వారిని నిలదీశారు. కారులో ఓ వ్యక్తితోపాటు మహిళ, ఇద్దరు మైనర్ పిల్లలు ఉన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు సదరు కారు యజమానిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

రిమాండ్‌కు తరలింపు

టేకుమట్ల, మార్చి 23 : మండలంలోని బూర్నపల్లిలో ఫిబ్రవరి 13న జరిగిన దొంగతనం కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్, టేకుమట్ల ఎస్సై సుధాకర్ తెలిపారు. వారి కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన జాట్పాట్ పవన్, సూర అరవింద్, ఇనుగంటి లోకేష్, తాండ్ర గోవర్ధన్ నలుగురు స్నేహితులు. జల్సాలకు అలవాటు పడి ఊర్లో అప్పులు చేస్తూ విచ్చలవిడిగా ఖర్చులు చేసే వారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఫిబ్రవరి 13న టేకుమట్ల మండలంలోని సరిహద్దు గ్రామాలైన వెల్లంపల్లి, ఎంపేడు, బూర్నపల్లి గ్రామాల్లో తిరిగారు. ఈ క్రమంలో బూర్నపల్లిలో కొండ మొగిలి ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించి, తాళం పగలగొట్టి దొంగతనం చేశారు. ఈ క్రమంలో అదే రోజు కొండ మొగిలి తన ఇంట్లో దొంగతనం జరిగిందని, రూ.3.50లక్షల నగదు, ఏడు తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు టేకుమట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆ రోజు నుంచి పోలీసులు దొంగల కోసం వెతుకుతున్నారు. నలుగురు నిందితులు దొంగిలించిన సొత్తును అమ్ముకోవడానికి పరకాలకు వెళ్తున్న క్రమంలో ఆసిరెడ్డిపల్లి పెట్రోల్ బంక్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి భయపడి పారిపోతుండగా ఎస్సై సుధాకర్, పోలీస్ సిబ్బంది పట్టుకుని విచారించారు. దీంతో వారు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. 5తులాల బంగారం, రెండు తులాలు కుదపెట్టిన ముత్తూట్ ఫైనాన్స్ రసీదు, రూ.90వేల నగదు, టీవీఎస్ బైక్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ, ఎస్సై తెలిపారు.

'గ్రామ పంచాయతీ భూమిని కాపాడాలి'

ములుగురూరల్, మార్చి 23 : జాకారం గ్రామపంచాయతీ భూమిని కబ్జా చేసి పట్టపగలు విద్యుత్ చోరీ చేస్తూ గ్రామానికి చెందిన ఒకరు షెట్టర్ నిర్మాణం చేశాడని మాజీ సర్పంచ్ దాసరి రమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమిస్తున్న విషయాన్ని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వమే మాదంటూ, ఏం చేస్తారో చేసుకోండి అంటూ ఆదివారం సెలవు రోజు కావడంతో పనులు చేపట్టాడని తెలిపారు. ఈ విషయాన్ని జీపీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా ఆదివారం అయినందున డ్యూటీలో లేనని, తనకు సంబంధం లేదంటూ సమాధానం ఇచ్చారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి జీపీ భూమిని కాపాడాలని రమేశ్ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్

★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-332483

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

WANTED
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:9908432153 & 7288826032.
NTW-6572

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

భగత్‌సింగ్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న బందు సాయిలు

కృష్ణకాలనీ, మార్చి 23 : భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జ యశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సభలో బందు సాయిలు మాట్లాడుతూ భారతీయుల హృదయాలను ఉత్తేజపరచిన విప్లవకారుడు భగత్‌సింగ్ అని అన్నారు. 1931 మార్చి 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌కు బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష అమలు చేసిందన్నారు. నిరంతర అధ్యయనశీలురైన ఆ విప్లవకారుల భా వాలు, వారి స్వీయ రచనలు, జైలు డైరీలు, సందేశాలు, వారి సమకాలీకులు వారి గురించి రాసిన స్మృతులు చదివితే మాత్రం సామ్రాజ్యవాద వలసపాలన అంతం కావడంతోనే వారి లక్ష్యం పూర్తికాలేదని విదితం చేస్తున్నాయన్నారు.

భగత్‌సింగ్ మాటల్లోనే చెప్పాలంటే ''ఈ పోరాటాలు మాతోనే ప్రారంభం కాలేదు.. మాతోనే అంతం కావు.. ఒక వ్యక్తిని వేరొక వ్యక్తి, ఒక జాతిని వేరొక జాతి దోచుకోవడానికి వీలులేని న్యాయసమ్మతమైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ నిర్మించబడేవరకూ కొనసాగుతాయి'' అని తెలిపారన్నారు. భగత్‌సింగ్ ఒక వీరుడిగా, ధైర్య సాహసాలకు, సమరశీలతలకు మారుపేరని అన్నారు. అతనో గొప్ప నిరంతర అధ్యయనశీలి అని, గొప్ప ఆలోచనాపరుడన్నారు. కార్యక్రమంలో గడప శేఖర్, రవికుమార్, రాజ య్య, సరిత, గీత, శారద, ప్రభాకర్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

యువత ఉద్యమాల్లో ముందుండాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్

జిల్లా కేంద్రంలో కాగడాల ర్యాలీ తీస్తున్న సీపీఐ నాయకులు

కృష్ణకాలనీ : యువత ఉద్యమాల్లో ముందుండాలని సీపీఐ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ అన్నారు. షాహీద్ భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలో సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సోతుకు ప్రవీణ్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. దేశ స్వాతంత్రం కోసం తన చిన్న వయసులోనే స్నేహితులు రాజ్‌గురు, సుఖదేవులలతో కలిసి ఉరికొయ్యను ముద్దాడి వీరమరణం పొందిన భగత్‌సింగ్ వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్యాంక్ బండ్ వద్ద భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కాగడాల ప్రదర్శనలో సీపీఐ నాయకులు క్యాతరాజ్ సతీశ్, శ్రీనివాస్, డోర్నాల తిరుపతి, అజయ్, రాజేశ్వర, సింహాద్రి, గోలి లావణ్య, వనిత, చందన, వెంకటేశ్, చారి, రవి, ప్రశాంత్, పాల్గొన్నారు.

ఎండిపోయిన పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుల బృందం

రైతు సమస్యలపై మంత్రి సీతక్క స్పందించాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఇరుగు పైడి

గోవిందరావుపేట, మార్చి 23 : రైతులు సాగు చేసిన వరి పైరుకు సరిపడా నీరు అందడం లేదని, ఈ విషయంపై మంత్రి సీతక్క స్పందించి చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జాతీయ కార్యదర్శి ఇరుగు పైడి అన్నారు. మండలంలోని మొద్దులగూడెం, రాంపూర్ సమీపంలో ఎండిపోతున్న పంట పొలాలను ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకుల బృందం పరిశీలించారు. గుండ్లవాగు ప్రాజెక్టులో ప్రస్తుతం నీరు లేకపోవడంతో రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో రాంపూర్ సమీపంలోని 41వ సర్వే నంబర్‌లో రైతులు పంట పొలాలకు నీరు అందేందుకు బోర్లు వేసుకునే క్రమంలో ప్రస్తుత రేంజ్ అధికారి మాధవీసీతల్, ఎఫ్ఎస్‌వో సుజాతలు అడ్డుకుంటూ రైతులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి మాట్లాడి రైతులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, జిల్లా అధ్యక్షుడు పుల్లూరు కరుణాకర్‌తోపాటు పలువురు ఉన్నారు.

భక్తుల ఇంటికి భద్రాద్రి రామయ్య తలంబ్రాలు

ఆర్టీసీ వరంగల్ -2డిపో మేనేజర్ జ్యోత్స్న

ఏటూరునాగారం, మార్చి 23 : ఆర్టీసీ వరంగల్-2 డిపో లాజిస్టిక్ ద్వారా భక్తుల ఇంటికి భద్రాద్రి రామయ్య కల్యాణ తలంబ్రాలు అందజేయనున్నట్లు వరంగల్-2డిపో మేనేజర్ జ్యోత్స్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి సీతారామయ్య కల్యాణం తలంబ్రాలను బుకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, తాడ్వాయి మండలాలకు చెందిన వారు ఎవరైనా ఏటూరునాగారం కంట్రోలర్ చల్లా శ్రీనివాస్ 944199706కు బుక్ చేసుకోవాలని సూచించారు. తలంబ్రాలను బుక్ చేసుకునే వారు రూ.151 చెల్లించి రశీదు తీసుకోవాలని తెలిపారు. కల్యాణం అనంతరం కార్గో ఏజెంటు ద్వారా తలంబ్రాలు అందజేస్తామని తెలిపారు. కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎరుకల నాంచారమ్మ ఆలయ ఆవరణలో జాతర కమిటీ నాయకులు

ఎరుకల నాంచారమ్మ జాతర జరుపుకోవాలి

వెంకటాపూర్, మార్చి 23 : రామంజాపూర్ గ్రామ శివారులోని ఎరుకల నాంచారమ్మ దేవాలయంలో జాతరను ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు. ఆదివారం ఆలయ పరిసరాలను కమిటీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచకూటాలయాన్ని 800యేళ్ల క్రితం నిర్మించగా గుడిని తీసివేసి శిల్పాలను ఎక్కడెక్కడో వదిలి వేశారన్నారు. ఆ శిల్పాలను తీసుకొచ్చి నిర్మాణం చేపట్టాలని, శాశ్వత రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కేతిరి రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు కేతిరి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్, నాయకులు కేతిరి సుభాస్, ప్రశాంత్, రమేశ్, పీ శ్రీనివాస్, సురేశ్, కే శ్రీనివాస్, బాబు, రవి, డీ రమేశ్, ప్రభాకర్, పోషయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

రేపు యువజనోత్సవాలు

ములుగురూరల్, మార్చి 23 : ఏటూరునాగారం ఐటీడీఏ సమీపంలో రేపు(మంగళవారం) జిల్లా స్థాయి యువజన ఉత్సవ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆదివారం తెలిపారు. భారత ప్రభుత్వం యూత్ అండ్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. వివిధ పోటీల్లో పాల్గొనే వారు 9908069469ను సంప్రదించాలని సూచించారు.

సామాజిక సేవకుడు శంకర్‌కు డాక్టరేట్

వేముల శంకర్

కృష్ణకాలనీ, మార్చి 23 : సామాజిక సేవకుడు, ఐటీ మాస్టర్, కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ మిరాకిల్ వలంటరీ సంస్థ డైరెక్టర్ వేముల శంకర్‌కు గౌరవ డాక్టరేట్ దక్కింది. జిల్లాలో రక్తదానం, అవయవదానం, విద్యా రంగంలో అందించిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక సామాజిక సేవలు అండ్ యువజన అభివృద్ధిశాఖ, ఆషియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వేముల శంకర్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రకటించింది. అవార్డును 2025 ఏప్రిల్ 17న దక్షిణ భారతదేశంలో జరిగే సామాజిక సేవ కల్చర్ కార్యక్రమంలో స్ఫూర్తి సంస్థ అందజేయనుంది. వేముల శంకర్ భూపాలపల్లి జిల్లాలో 2011లో మొదటిసారి రక్తదానం చేసి, అప్పటి నుంచి ఇంటి ఇంటికీ తిరిగి రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఐటీ మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ భవనంలో మిరాకిల్ వలంటరీ సంస్థ ద్వారా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 5వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. రక్తదాతలకు గుర్తుగా మొక్కలు నాటే వినూత్న ఆలోచన మొదలుపెట్టారు. భూపాలపల్లి జిల్లాలో రక్తదానం చేయాలనుకునేవారు, రక్తం అవసరమైనవారు– ఒక్క ఫోన్ కాల్ తో సహాయం అడిగితే అందుబాటులోకి తెచ్చే గొప్ప నెట్ వర్క్‌ను ఏర్పాటు చేశారు. అవయవదానం అండ్ ప్రత్యేక వెబ్ సైట్ ప్రారంభించారు. రక్తదానం మాత్రమే కాకుండా అవయవదానంపై అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టి అవయవదానం ప్రాముఖ్యతను తెలిపారు. ఐటీ మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ స్థాపించి 8,900మందికి ఉచిత కంప్యూటర్ శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా 4వేల మందికి ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాలను సామాన్యులకు అందించేందుకు విశేష కృషి చేశారు. శంకర్ సమాజానికి చేసిన ఉచిత సేవలను గుర్తించి ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసింది.

కార్పొరేట్ సెలూన్లను వెంటనే రద్దు చేయాలి

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

కృష్ణ కాలనీ, మార్చి 23 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా వెలుస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే రద్దు చేయాలని నాయీ బ్రాహ్మ ణ సేవా సంఘం భూపాల్‌పల్లి పట్టణ అధ్యక్షుడు పందిళ్ల రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాస్ రాజశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షుడు కురిమిల్ల శ్రీనివాస్ కోరారు. జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ ప్రాంతంలో పింక్స్ ఇన్ బ్లూస్ బ్యూటీ పార్లర్ అనే పేరుతో కార్పొరేట్ సెలూన్ అండ్ పార్లర్ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుండనీ నిరసిస్తూ, జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాకతీయ నాయీ బ్రాహ్మణ సే వా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసనగా శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్, రాజశేఖర్, కురిమిళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే కార్పొరేట్ సెలూన్లను తొలగించాలని, లేదంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులు జిల్లా అధ్యక్షులు ముల్కనూర్ భిక్షపతి, జిల్లా కోశాధికారి గిద్దమారి సుధాకర్, మండల అధ్యక్షులు మంతెన భూమయ్య, ప్రధాన కార్యదర్శి గిద్దమారి రమేశ్, కాకతీయ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి వంగపల్లి సుదర్శన్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధం

రూ.10లక్షల ఆస్తి నష్టం

కాలి బూడిదైన దుర్గమ్మ ఇలు

కాటారం, మార్చి 23 : షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు అగ్ని ప్రమాదానికి గురై బుగ్గిపాలైన ఘటన మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున చో టు చేసుకుంది. గ్రామస్తులు, బాధితురాలు జిముడ దుర్గమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గమ్మ గ్రామంలో తెలిసిన వారి ఇంట్లో నిద్రపోతుంది. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున 2.30గంటలకు ఇంట్లో నుంచి భారీ గా పొగ, మంటలు రావడం గమనించిన గ్రా మస్తులు కేకలు వేస్తూ దుర్గమ్మకు సమాచారం ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు మంథని అగ్నిమాపక అధికారులకు సమాచారమిచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే ఇల్లు మొత్తం కాలి బూడిదైంది. ఈ అగ్ని ప్రమాదంలో రూ.1.50లక్షల నగదు, రెండు తులాల బంగారం, 20తులాల వెండి, రెండు క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర సరుకులు, వస్తువులు బుగ్గిపాలైనట్లు బాధితురాలు కన్నీరుమున్నీరైంది. రూ.10లక్షల నష్టం జరిగి కట్టుబట్టలతో రోడ్డున పడ్డానని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు దుర్గమ్మ, గ్రామస్తులు కోరారు.

రామప్పలో సండే సందడి

వెంకటాపూర్, మార్చి 23 : మండలంలోని రామప్ప దేవాలయాన్ని ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకట్ ఆధ్వర్యంలో గోవా, తమిళనాడు, కేరళ రాష్ట్రాల పర్యాటకులు, కేయూ, ఓయూ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు ప్రకాశ్ దేశాయ్, లక్ష్మణన్, జోష్ జార్జి, అంజిరెడ్డి, శ్రీనివాసులు, సత్యనారాయణ, యూరప్ దేశస్తులు సందర్శించారు. ఆదివారం సెలవు కావడంతో విద్యార్థులు, పర్యాటకులతో రామప్ప పరిసరాలు కోలాహలంగా మారాయి. ఆలయ చరిత్రను టూరిజం గైడ్స్ ద్వారా తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. రామప్ప శిల్ప సంపద అద్భుతంగా ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువులో బోటింగ్ చేశారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
- **అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

గణపురం : సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

గణపురం, మార్చి 23 : మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య సభ్యులకు రూ.6,91,26,525ల వడ్డీ లేని రుణాల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రధాన ఏజెండాగా పెట్టుకుని కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు.

రూ.13.35 కోట్లతో అభివృద్ధి పనులు..

గణపురం మండల కేంద్రంతోపాటు మైలారం, కర్కపల్లి, లక్ష్మీరెడ్డిపల్లి, గాంధీనగర్, బుర్రకాయల గూడెం, కొత్తపల్లి, సీతారాంపురం, అప్పయ్యపల్లి, వెంకటేశ్వర్లపల్లి, చెల్పూర్, పరుశురాంపల్లి, బుద్ధారం, ధర్మారావుపేట తదితర గ్రామాల్లో రూ.13.35 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, సైడ్ డ్రైన్లు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో పీడీ నరేశ్, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, మండల గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు విజేందర్, హేమంత్, రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోటపోతుల శివశంకర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రాజయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ చోటెమియా, మార్నేని ఉపేందర్‌రావు, దోమల రాజయ్యయాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరో యాదాద్రిగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం

రేగొండ, మార్చి 23 : భక్తుల ఇలవేల్పుగా నిత్య సేవలు అందుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తెలంగాణలో మరో యాదాద్రిగా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కోటంచ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ ఆధ్వర్యంలో రూ.2కోట్లతో నిర్మిస్తున్న కాటేజ్ వసతి గృహాలు, మరుగుదొడ్ల పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కార్యనిర్వహణ అధికారి మహేశ్, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయనని సంపత్‌రావు, ఆలయ చైర్మన్ ముల్కనూరు భిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు ఇప్పకాయల నరసయ్య, పున్నమి రవి, తిరుపతి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

మంగపేట, మార్చి 23 : మండలంలోని ముసలమ్మగుట్ట, ప్రాజెక్టునగర్, శాంతినగర్, కేశవాపురం, పాలాయిగూడెం, రాళ్లగుంపు, ఎస్టీ కాలనీకి చెందిన 162గొత్తికోయల కుటుంబాలకు రాబిన్‌హుడ్, సీజేఐ సహకారంతో సమకూర్చిన నిత్యావర సరుకులు, సోలార్‌లైట్లు, దుస్తులను ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వారిలో మాట్లాడారు. మిర్చి కూలీల ముసుగులో మావోయిస్టులు గ్రామాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. మావోయిస్టులకు సహకరించవద్దన్నారు. ఏ సాయం కావాలన్నా పోలీసులను ఆశ్రయించాలన్నారు. ఏఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి, సురేశ్, రాబిన్ హుడ్, సీజేఐ సిబ్బంది, ట్రైనీ ఎస్సైలు మహేశ్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారి మందలింపుతో ఆసుపత్రి పాలు?

వాట్సాప్ గ్రూపుల్లో వైరల్

మంగపేట, మార్చి 23 : అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్(ఏడీఈ) మందలించడం వల్లనే మంగపేటకు చెందిన జూనియర్ లైన్‌మెన్ నటరాజ్ అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరినట్లు ఆదివారం వాట్సాప్‌గ్రూపుల్లో వైరల్ అయింది. ఏడీఈ జూనియర్ లైన్‌మెన్‌ను ఫోన్‌లో మందలించడం వల్ల ఛాతీలో నొప్పి వస్తుందని పడిపోయినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు నటరాజ్‌ను 108లో ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించగా, వైద్యులు వివిధ పరీక్షలు జరిపి, అవసరమైన చికిత్స అందించి, తిరిగి ఇంటికి పంపించినట్లు సమాచారం. అయితే అధికారి నాగరాజును ఎందుకు మందలించారనే వివరాలు తెలియాల్సి ఉంది.

కొనసాగుతున్న దేవాదుల పంపింగ్

కన్నాయిగూడెం, మార్చి 23 : మండలంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని ఆరు మోటర్లతో గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతున్నది. ఆదివారం ఒక్కరోజు ఫేస్-2లోని రెండు, ఫేస్-3లోని నాలుగు మోటర్ల ద్వారా 1661క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలించినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు మోటర్లద్వారా 15.239 టీఎంసీల నీటిని తరలించారు. కాగా తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం రోజురోజుకు తగ్గిపోతుంది. బరాజ్ అన్ని (59)గేట్లను బంద్ చేసి నీటిని నిల్వ చేస్తున్నప్పటికీ 76.35 మీటర్లకు తగ్గిపోయింది. ఎగువ నుంచి 500 క్యూసెక్కుల నీటి ప్రవాహం మాత్రమే వస్తుండగా, దేవాదుల మోటర్లతో 1661 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తుండటంతో బరాజ్ వద్ద నీటిమట్టం తగ్గిపోతుందని ఏఈఈ సాయిరాం తెలిపారు.

జాతీయ కౌమార విద్యా సదస్సుకు రామయ్య

ములుగురూరల్, మార్చి 23 : ములుగు మండలం అబ్బాపురం ప్రభుత్వ పాఠశాలకు చెందిన డాక్టర్ కందాల రామయ్య వికసిత్ భారత్ కోసం జాతీయ కౌమార విద్యా సదస్సుకు ఎంపికైనట్లు డీఈవో పాణిని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌమార విద్య సమస్యలు, సవాళ్లు, పరిష్కారాలు అనే జాతీయ సదస్సులో తన పరిశోధన పత్రాన్ని సమర్పించేందుకు ఎంపికయ్యాడని తెలిపారు. ఈ సదస్సు ప్రాంతీయ విద్యా సంస్థ(ఎన్‌సీఈఆర్‌టీ) భోపాల్ వద్ద నేడు, రేపు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ మెంటర్, జాతీయ, రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా విద్యా రంగానికి రామయ్య సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ఏఎంవో కే మల్లారెడ్డి, అబ్బాపూర్ పాఠశాల హెచ్‌ఎం గుంబ భాస్కర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

నేడు ఉచిత కంటి ఆపరేషన్లు

భూపాలపల్లి రూరల్, మార్చి 23 : ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారి కోసం నేడు (సోమవారం) కరీంనగర్ కంటి ఆసుపత్రి నుంచి బస్సు ఉదయం 10గంటల వరకు భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ (పాత అంగడి) దగ్గరికి వస్తుందని తెలిపారు. డాక్టర్లు కంటి సమస్యతో బాధపడే వారిని పరీక్షించి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని, ఆపరేషన్ అనంతరం నల్ల కళ్ల అద్దాలు, మెడిసిన్ ఫ్రీగా ఇస్తారన్నారు. భోజన, బస్సు సౌకర్యం ఉచితంగా కల్పిస్తారని తెలిపారు. వివరాలకు 9440903023ను సంప్రదించాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఏటూరునాగారం, మార్చి 23 : మండల కేంద్రంలోని నందమూరినగర్‌కు చెందిన మృతుడు తుమ్మ గంగయ్య కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. వన్య ప్రాణులను వేటాడేందుకు గంగయ్య విద్యుత్ తీగలు అమర్చుతున్న క్రమంలో విద్యుత్ షాక్ కొట్టడంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించి రూ.5వేల నగదు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఖాజాపాషా, సప్పిడి రాంనర్సయ్య, జాడి భోజారావు, గండపెల్లి నర్సయ్య, కాళ్ల రామకృష్ణ, కన్నెబోయిన రాజు, తుమ్మ రాజేందర్, వావిలాల ముత్తయ్య పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరు మృతి

తాడ్వాయి, మార్చి 23 : ఉరేసుకొని ఒకరు మృతి చెందిన ఘటన మేడారం నార్జ బంధం గుట్టపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోవిందరావుపేట మండలం ఎల్.బి. నగర్‌కు చెందిన సనప అశ్వపతి(47) మద్యానికి బానిసయ్యాడు. ఈ విషయంలో అతని భార్య రమాదేవి పలుమార్లు మందలించింది. ఈ నెల 20వ తేదీన మేడారంలో రమాదేవి సోదరుడి ఇంట్లో శుభకార్యం ఉండగా భార్య, ఇద్దరు పిల్లతో కలిసి అశ్వపతి వెళ్లాడు. అక్కడ సైతం మద్యం సేవించగా మళ్లీ భార్య మందలించింది. విషయాన్ని మనసులో పెట్టుకున్న అశ్వపతి 22వ తేదీన ఉదయం 5గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో మేడారం చుట్టు పక్కల, తెలిసిన వారిని అడిగినా ఆచూకీ లభించలేదు. సాయంత్రం మేకల కాపరి నార్జ బంధంగుట్టపై చీరతో ఉరేసుకొని ఒకరు చనిపోయి ఉన్నాడని ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. రమాదేవి తన సోదరులతో వెళ్లి పరిశీలించి తన భర్తగా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లక్ష్మీపూర్‌తండాలో మరొకరు..

చిట్యాల, మార్చి 23 : మండలంలోని లక్ష్మీపూర్ తండా గ్రామానికి చెందిన భూక్యా నరసింహ (55) కొంతకాలంగా టీబీ వ్యాధితో బాధపడుతున్నాడు. అంతేకాకుండా జీవితంలో పిల్లలు లేరని దిగులు చెందుతుండేవాడు. ఈ విషయమై అర్థం లేని జీవితం బతికి ఉండి ఎందుకని తన భార్యతో బాధపడుతూ శనివారం చెప్పినట్లు ఆమె తెలిపారు. శనివారం రాత్రి మదన పడుతూ పడుకున్న అతడు ఆదివారం ఉదయం లేచేసరికి భర్త లేకపోవడం భార్య గమనించింది. దీంతో ఆచూకీ కోసం వెతకగా ఆదివారం తెల్లవారుజామున ఇంటి ముందు తన చీరతో వేప చెట్టుకు వేసుకుని ఉన్నట్లు చెప్పారు. మృతుడి భార్య విమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరించారు.

'కార్మికుల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం'

కృష్ణకాలనీ, మార్చి 23 : కార్మికుల ఆరోగ్యమే ధ్యేయంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గురజపల్లి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కా ర్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడ్ కవర్ హాస్పిటల్ వైద్య బృందంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రాంచందర్, సుధాకర్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

వర్గీకరణతో నేతకానీలకు అన్యాయం

వెంకటాపురం(నూగూరు), మార్చి 23 : ఎస్సీ వర్గీకరణతో నేతకాని కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జాడి ఈశ్వర్ అన్నారు. ఆదివారం వాడగూడెం గ్రామంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో నేతకాని కులస్తులను ఎస్సీ జాబితా నుంచి తొలగించి ఏజెన్సీ నేతకాని పేరుతో ఎస్టీలో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.